## భద్రత ఏర్పాట్లపై సీపీ సమీక్ష

ఫర్టిలైజర్‌సిటీ, మే 8: ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా గురువారం కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, ఇతర పరిశ్రమల భద్రతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు సంస్థల ప్రాంతాల్లో అప్రమత్తంతో రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ మంచిర్యాల, పెద్దపల్లి డీసీపీలు భాస్కర్, కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, సీఐఎస్ఎఫ్ కమాడెంట్ సుదేశ్ జంకర్, ఎన్టీపీసీ ఈడీ చందర్ కుమార్ సమంత, సింగరేణి ఆర్జీ-1,2,3, శ్రీరాంపూర్ జీఎంలు లలిత్‌కుమార్, రాముడు, సుదర్శణ్‌రావు, శ్రీనివాస్, ఉదయ్, ఆర్ఎఫ్‌సీఎల్ సోమనాథ్, రామగుండం స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘువేంద్ర రావు, ఏసీపీలు రమేశ్, వెంకటేశ్వర్లు, రవికుమార్, పరిశ్రమల అధికారులు ఉన్నారు.

# మెట్లెక్కలేక ఇబ్బందులు


మెట్లెక్క లేక ఇబ్బంది పడుతున్న వృద్ధుడు

- త్వరగా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి

పెద్దపల్లి, మే8: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ నూతన భవనాన్ని రూ. 6.5 కోట్ల వ్యయంతో జీ ప్లస్ 3 అంతస్తులతో నిర్మించారు. గతేడాది డిసెంబర్ 4న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీంతో అధికారులు మొదటి , రెండో అంతస్తుల్లో విధులు నిర్వహిస్తూ పౌర సేవలందిస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వృద్ధులు, వికలాంగులు మెట్లెక్కలేక ఇబ్బందులు పడుతున్నారు. భవన నిర్మాణం పూర్తి కాకుండా ప్రారంభించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీఎం మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభించి ఐదుట నెలలు దాటినా లిఫ్ట్ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని, త్వరగా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం

**త్వరలో అందుబాటులోకి తెస్తాం:**

మున్సిపల్ కార్యాలయంలో లిఫ్ట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతంఎలక్ట్రికల్ పనులు చేస్తున్నారు. లిఫ్ట్‌కు సంబంధిన మెటిరియల్ మున్సిపల్ కార్యాలయానికి చేరింది. త్వరలోనే పనులు పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకవస్తాం.

**- ఆకుల వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్, పెద్దపల్లి**

## 11న జిల్లా స్థాయి స్విమ్మింగ్ జట్టు ఎంపిక పోటీలు

కోల్‌సిటీ, మే 8: గోదావరిఖని జవహర్‌నగర్‌లోని జేఎల్‌ఎన్ స్టేడియంలో ఈనెల 11న జిల్లా స్థాయి స్విమ్మింగ్ జట్టు ఎంపిక పోటీలు ఉంటాయని తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ కోచ్ కృష్ణమూర్తి తెలిపారు. ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. 25న సికింద్రాబాద్‌లోని జీహెచ్‌ఎంసీలో జరగనున్న 10వ తెలంగాణ సీనియర్ అంతర్ జిల్లా స్విమ్మింగ్ చాంపియన్ షిప్-2025 పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు సెల్ నం.9849222778లో సంప్రదించాలని కోరారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దాసరి మనోహర్ రెడ్డి

# పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధ్యమే

**- ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్‌రెడ్డి**

పెద్దపల్లి కమాన్, మే 8 : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధ్యమవుతుందని ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీ-టెక్ విద్యార్థులకు ఫేర్వెల్ డే వెలోరా-2కే25 (వింగ్స్ సార్ రెడీ టూ ఫ్లై) కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాసరి మనోహర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. 2008లో స్థాపించిన ఇంజినీరింగ్ కళాశాల ఎన్నో విజయాలు సాధించిందన్నారు. న్యాక్ అక్రిడేషన్ పొందడం, యూజీసీ, జేఎన్టీయూ అటానమస్ హోదా పొందిందని వివరించారు. విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి కార్యాచరణలో ఫీల్డ్ ట్రిప్, ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, సురేశ్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, డాక్టర్ నటరాజ్, ప్రభాకర్, స్వాతి, పద్మిని, డాక్టర్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో భద్రత వ్యవస్థ బలోపేతం

జ్యోతినగర్, మే 8: 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో సరిహద్దుల్లో భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేస్తునారు .కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం(సీఐఎస్ఎఫ్) ఎన్టీపీసీ సీనియర్ కమాడెంట్ అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో భద్రత చర్యలను రెండింతలతో కట్టుదిట్టం చేశారు. దనపు ఆయుధాలతో పెద్ద ఎత్తున మోహరించారు. డ్రోన్ దాడులను ఎదర్కొవడం, విపత్తులకు ప్రతిస్పందించడం వంటి చర్యలకు సిద్ధంగా కేంద్ర పోలీసు దళం, మరోపక్క మాక్‌డ్రిల్‌లను నిర్వహిస్తుంది. ప్లాంటులోని అన్ని గేట్లు, ఎగ్జిట్ పాయింట్లను పర్యవేక్షణతో క్లుప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిరంతర నిఘాతో ఈ ప్రాంతంలో వాహన గస్తీ, కేంద్ర, రాష్ట్ర నిఘా సంస్థలతో నిరంతర కమ్యూనికేషన్, సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సాయం

కాల్వశ్రీరాంపూర్, మే8: వెన్నంపల్లి హైస్కూల్ విద్యార్థులు కరాటే, కిక్ బాక్సింగ్ పోటీలకు వెల్తురు నిహారిక, ఈర్ల శ్రీనిత ఎంపిక కాగా, వారికి మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి గురువారం రూ.4 వేలు సాయం అందించారు. ఈనెల 23, 24.25 తేదీల్లో గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే, కిక్ బాక్సింగ్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో వీరికి నగదు అందజేసి, సత్కరించారు. మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్‌రావు ఉన్నారు.

# అనాథ పిల్లలకు అండగా ఉంటాం: కలెక్టర్


అనాథ పిల్లలతో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అధికారులు

పెద్దపల్లి, మే8: తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లితండ్రులు కోల్పోయిన పిల్లలు, వారి సంరక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎస్సెస్సీ, ఇంటర్ చదువుతున్న విద్యార్థుల ఉన్నత చదువులు, అవకాశాలపై వ్యక్తిగత అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనాథలమనే భావన నుంచి బయటికి వచ్చి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వచ్చిన అవకాశాలతో అన్ని రంగాల్లో ముందుండాలన్నారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098కి ఫోన్ చేసి చెబితే సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు. నిత్యం ఐసీపీఎస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల రూ.4 వేలు అందిస్తుందని, పిల్లల సంరక్షకులు, పిల్లల రక్త సంబంధీకులు వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

**ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలి**

జిల్లాలో 2025 -26 సంవత్సరానికి గానూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యం 2500 ఎకరాలుగా నిర్దేశించినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కలెక్టరేట్‌లో హార్టికల్చర్ అధికారులతో సమావేశమయ్యారు. ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలన్నారు. వానకాలం సీజన్‌లో 1500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ సాగుతో కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, సంబంధిత అంశాల పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక నాలుగు రోజుల్లో తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

**దరఖాస్తుల ఆహ్వానం**

లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హుల నుంచి నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17లోగా ఆసక్తి గల అభ్యర్థులు మీ సేవా కేంద్రాల్లో రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్ గణితంలో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐటీఐ డ్రాఫ్ట్ మెన్(సివిల్), డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తారని వివరించారు. శిక్షణ కోసం ఓసీ అభ్యర్థులు రూ. 10 వేలు, బీసీ అభ్యర్థులు రూ. 5వేలు,ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ. 2500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9849081489,7032634404, 9441947339 లలో సంప్రదించాలని సూచించారు.

# పీజీ సెంటర్‌లో భవన నిర్మాణాలకు భూమిపూజ


భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, మే 8: గోదావరిఖనిలోని పీజీ కళాశాలలో భవన నిర్మాణాలు, అంతర్గత రోడ్ల నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేశ్‌కుమార్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజక వర్గంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అనంతరం కళాశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ఉపకులపతి ప్రారంభించారు. ఇక్కడ శాతవాహన రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓఎస్డీ టూ వీసీ డాక్టర్ హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేశ్‌కుమార్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్, విశ్వవిద్యాలయం చీఫ్ వార్డెన్ డాక్టర్ మనోహర్, ఇంజినీర్ ప్రకాశ్‌రావు, అధ్యాపకులు ఉన్నారు.

## దవాఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన

పెద్దపల్లి టౌన్, మే 8: జిల్లా కేంద్రంలోని 50 పడకల ప్రభుత్వ ప్రధాన దవాఖాన 100 పడకల అప్‌గ్రేడ్ కాగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ప్రైవేట్ వైద్యశాలలకు దీటుగా పెద్దపల్లి దవాఖానను తీర్చుదిద్దేందకు సీఎం రేవంత్‌రెడ్డి రూ. 51 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలం దరికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ఆరోగ్యశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ అధికారులు


పెట్రోలింగ్ చేస్తున్న సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది

## ఖనిలో అర్ధరాత్రి పోలీసుల తనిఖీలు

ఫర్టిలైజర్‌సిటీ, మే 8: గోదావరిఖని పట్టణంలో బుధవారం అర్ధరాత్రి గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా కార్యక్రమం చేపట్టారు. పోలీసులు ముమ్మర తనిఖీలు చేశారు. అనవసరంగా అర్ధరాత్రి జులాయిగా తిరుగుతూ, అసాంఘిక, చట్టవ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా నిర్వహించిన ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. బైక్‌లపై పెట్రోలింగ్ చేశారు. 60మంది యువకులు, 29 బైక్‌లు, కారును అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికి డ్రంక్‌అండ్‌డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పెట్టి కేసునమోదుతో కౌన్సిలింగ్ చేశారు. వన్‌టౌన్ ఎస్ఐ రమేశ్, శ్రీనివాస్, భూమేశ్, కోటేశ్వర్, స్పెషల్‌పార్టీ సిబ్బంది ఉన్నారు.

## సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం సాధించాలి

రామగిరి, మే 8 : ఇంజినీరింగ్ విద్యార్థులు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం సాధించే దిశగా తమ దృష్టిని కేంద్రికరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేఎన్టీయూహెచ్ వీసీ పీ కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. మంథని జేఎన్టీయూ కళాశాలలో గురువారం నిర్వహించి స్మార్య 2కే 25, కాలేజీ డే ఫెస్ట్‌కు హాజరై మాట్లాడారు. ఈ పోటీ ప్రపంచంలో మారుతున్న సాంకేతికను అందిపుచ్చుకోవడమే కాకుండా విద్యార్థులు సాంకేతిక అంశాలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. తమదైన శైలిలో ప్రయోగాలు చేసి నూతన ఒరవడి సృష్టించాలన్నారు. ప్రభుత్వం స్కిల్క్ డెవలప్‌మెంట్‌లో భాగంగా కంప్యూటర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు 18 వారాల పాటు ట్రెనింగ్ క్యాంప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, సింగరేణి ఎస్టేట్ జీఎం రాధాకృష్ణ, క్వాలిటి జీఎం బైద్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపిక

మంథని, మే 8: మంథని జపాన్ షిటోరియా అకాడమీ క్రీడాకారిణి మెట్టు హాసిని ఈ నెల 9 నుంచి 12 వరకు మలేషియాలో జరగనున్న కరాటే పోటీలకు ఎంపికైనట్లు కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాసినిని జపాన్ షిటోరియా షికోకాయ్ కరాటే ఇండియా అధ్యక్షుడు భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు బీ మహేశ్ కుమార్ గౌడ్, జపాన్ షిటోరియా కరాటే జాతీయ ఉపాధ్యక్షుడు పాపయ్య, కార్యనిర్వహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, ఎం రామస్వామి అభినందించారు.

## జీత భత్యాల్లో మార్పువద్దు

గోదావరిఖని, మే 8: సింగరేణిలో అండర్‌గ్రౌండ్ హోదా కలిగిన ఉద్యోగులు మెడికల్ అన్‌ఫిట్‌తో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్‌కు వచ్చిన వారి జీత భత్యాల్లో ఎలాంటి మార్పులు చేయకూడదని సింగరేణి సీఎండీని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ప్రధానకార్యదర్శి యతిపతి సారంగపాణి కోరారు. కార్మికుని కుటుంబ పోషణలో ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని జీత భత్యాల్లో వ్యత్యాసం లేకుండా సంబంధిత అధికారులకు ఆదేశాల జారిచేయాలని విన్నవించారు.

## ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు

యైటింక్లయిన్ కాలనీ, మే 8: ఆర్జీ-2 వకీల్‌పల్లి గనిలో ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాల ఆపరేటర్లకు సీ గ్రేడ్ నుంచి బీ గ్రేడ్‌కు అర్హత కలిగిన ఉద్యోగులకు వకీల్‌పల్లి గని ఏజెంట్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హత కలిగిన ఇద్దరు ఉద్యోగులు పాల్గొన్నారు. గని ఏజెంట్ నెహ్రూ, ఇంజినీర్ నరసింహారావు, డీజీఎం అనిల్‌కుమార్, మేనేజర్ తిరుపతి, డీవైపీఎం శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ పాస్‌పుస్తకాలు ఇవ్వాలి

గోదావరిఖని, మే 8: సింగరేణిలో కన్వేయన్స్ వాహన డ్రైవర్లకు సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఆర్జీ-1 ఏరియా వర్క్‌షాప్ డీవైజీఎంకు డ్రైవర్లు గురువారం వినతిపత్రం అందజేశారు. కంపెనీలో కొన్ని కన్వేయన్స్ వాహన డ్రైవర్లకు రెండు, మూడేళ్లుగా వేతనం నుంచి సీఎంపీఎఫ్, పెన్షన్ డబ్బులు కట్ చేస్తున్న వాటికి సంబంధించిన వివరాల పాసుపుస్తకాలను ఇప్పటిరీ ఇవ్వలేదన్నారు. సీఎంపీఎఫ్ కార్యాలయానికి తమ వివరాలను సమర్పించలేదని వివరించారు. వెంటనే తమకు పాసుపుస్తకాలను ఇప్పించాలని కోరారు. ఇక్కడ వర్క్‌షాప్ పిట్‌కార్యదర్శి బలుసు రవి, సీఐటీయూ ఆర్జీ-1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, కన్వేయన్స్ డ్రైవర్స్ రవీందర్, నరేశ్, తిరుపతి, అంజయ్య, శేఖర్, నాగరాజు, సాగర్, జీవీద్, సందీప్, రాకేశ్, వికాస్, మల్లేశ్ ఉన్నారు.

## అవగాహన సదస్సులు

ఎలిగేడు,మే 8 :మండలంలోని లాలపల్లి, నర్సాపూర్‌లో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు సదస్సులను పరిశీలించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో లాలపల్లిలో 69 దరఖాస్తులు రాగా, నర్సాపూర్‌లో 50 దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. రెండు రోజులుగా ఆయా గ్రామాల్లో 183 దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్దార్ బషీరొద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ జయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సీడ్ కంపెనీ డబ్బులు ఇవ్వడం లేదని నిరసన


వ్యాన్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

ఓదెల, మే 8: కనగర్తిలోని రైతులకు ప్రైవేట్ కంపెనీ సీడ్ వారు గత వానకాలంలో వేసిన పంటకు డబ్బులు ఇవ్వడం లేదని పేర్కొంటూ రైతులు గురువారం ఆ కంపెనీ వ్యాన్ ఎదుట నిరసన తెలిపారు. గత వానకాలంలో ప్రైవేట్ సీడ్ పంటను సాగు చేయగా, ఒప్పందం ప్రకారం సదరు సీడ్ కంపెనీ డబ్బులు ఇవ్వక ఎగబెట్టినట్లు రైతులు ఆరోపించారు. కనగర్తికి చెందిన 22మంది రైతులు 60ఎకరాల్లో పంటను సాగు చేశారు. అయితే ఇందుకు రూ.36లక్షలు రావాల్సి ఉంది. కాగా రూ.22లక్షలు మాత్రమే చెల్లించారని తెలిపారు. మిగతా డబ్బులు గురించి ఆడిగితే దాటవేస్తున్నట్లు చెప్పారు. దీంతో బాధిత రైతులు సంబంధిత సీడ్ వ్యాన్ ముందు వంటా వార్పు చేసుకుని వ్యాన్‌ను వెళ్లనివ్వకుండా అడ్డుకుని నిరసనను తెలిపారు. తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**సింగరేణి జేఏసీ నాయకులు**

గోదావరిఖని, మే 8: సింగరేణి పరిరక్షణ కోసం ఈ నె 20న చేపట్టనున్న ఒక రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి జేఏసీ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్‌కుమార్, దేవులపల్లి రాజేందర్, తుమ్మల రాజిరెడ్డి, మాదాసు రామ్మూర్తి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు తీవ్ర నష్టం చేసేలా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఈ విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి మనుగడకు కొత్త గనులు రావాలని, అందుకు ప్రభుత్వం ముందు రావాలని కోరారు. సమ్మెలో సింగరేణికి చెందిన డిమాండ్‌లను పరిష్కారించాలని సీఎండీకి సమ్మె నోటీస్ అందజేస్తామన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దు, కొత్త గనుల కేటాయింపు, కార్మికుల సొంతింటి పథకం అమలు, అలవెన్స్‌లపై ఆదాయపు పన్ను ను యాజమాన్యమే చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలని, వారికి ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, సీఎంపీఎఫ్ అమలు డిమాండ్‌లను సమ్మెనోటీసులో పేర్కొంటున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏఐటీయూసీ నాయకులు ఎల్ ప్రకాశ్, మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, రవీందర్, ఎంఏ గౌస్, అన్నారావు, సయ్యద్ సోహేల్, రమేశ్‌కుమార్, సీఐటీయూ నాయకులు మెండె శ్రీనివాస్, నరహరి, సారయ్య, టీబీజీకేఎస్ నాయకులు వడ్డెపల్లి శంకర్, పీ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

**ఆర్జీ-2 వకీల్‌పల్లి గనిపై**

యైటింక్లయిన్ కాలనీ, మే 8: ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సింగరేణిలో విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆర్జీ-2 వకీల్‌పల్లి గనిపై గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఐక్య వేదిక నాయకులు రియాజ్ అహ్మద్ (హెచ్‌ఎంఎస్), ఐ.కృష్ణ (ఐఎఫ్‌టీయూ), కుమారస్వామి (టీఎస్‌యూఎస్), రాములు (ఏఐఎఫ్‌టీయూ), ఏడుకొండలు (టీఎన్‌టీయూసీ) మాట్లాడారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి కార్మిక వర్గం ఈనెల 20న జరిగే సమ్మెలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు ఈ నరేశ్, అశోక్ రావు, రమేశ్, రాయమల్లు, అజీమ్, రవీందర్, సుమంత్ రెడ్డి, సంతోష్, పోచయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 255 of 2025 in E.P. No. 105 of 2024 in ARB No. 167 of 2013
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. P. Narsaiah & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 3 SENAMALLA RAVINDER, S/o. Narsaiah,** R/o. Q.No. C-8, Vittal Nagar, Godavarikhani, Peddapalli Dist.,
**Jdr No. 4 CHANDA THIRUPATHI, S/o. Venkataiah,** R/o. Qr.No. MB-5/J, Ganga Nagar, Godavarikhani, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **20.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 194 of 2025 in E.P. No. 133 of 2024 in ARB No. 155 of 2016
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. E. Janardhan & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 2 KATTA KUMARA SWAMY, S/o. VEERAMALLU,** R/o. Qr.No. D-1305, Jawahar Nagar, Godavarikhani, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **20.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 226 of 2025 in E.P. No. 195 of 2024 in ARB No. 190 of 2018
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. Kande Krishna & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 2 PANUGANTI KRISHNA, S/o. Veeraiah,** R/o. Q.No. D-537, Gandhi Nagar, Godavarikhani, Peddapalli Dist.,
**Jdr No. 3 SUDIREDDY RAMANA REDDY S/o. Janardhan Reddy,** R/o. Q.No. St2-57, Bus Stand Colony, Godavarikhani, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **23.07.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 236 of 2025 in E.P. No. 33 of 2024 in ARB No. 1078 of 2014
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. Pudari Rajaiah & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 5 KOLIPAKA SATYANARAYANA REDDY, S/o. PULLA REDDY,** R/o. H.No. 2-86, Vill: Peddampet, Mdl: Ramagundam, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **20.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 220 of 2025 in E.P. No. 125 of 2024 in ARB No. 52 of 2017
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Ms. V. Laxmi & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 3 MOHAMMED ISMAIL KHAN, S/o. AMEERKHAN,** R/o. H.No. 1-24/2, Vill: Kannala, Mdl: Bhasanth Nagar, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **23.07.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 192 of 2025 in E.P. No. 69 of 2024 in ARB No. 185 of 2013
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. Ramadugu Srinivas & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 1 RAMADUGU SRINIVAS, S/o. Rajapochaiah,** R/o. H.No. 10-2-674, Vidya Nagar, Godavarikhani, Peddapalli Dist.,
**Jdr No. 2 ANIGANTI MOHAN, S/o. Lingaiah,** R/o. H.No. 5-6-259/A, Maruthi Nagar, Godavarikhani, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **20.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 190 of 2025 in E.P. No. 30 of 2020 in ARB No. 300 of 2017
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. G. Laxminarayana & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 2 NERUVATLA LAXMAN, S/o. NARSAIAH,** R/o. H.No. 3-17, Vill: Kothur, Mdl: Dharmaram, Peddapalli Dist.,
**Jdr No. 3 GONE SATYANARAYANA, S/o. NARSAIAH,** R/o. H.No. 1-2-84, Pragathi Nagar, Peddapalli Dist.,
**Jdr No. 4 KONKATI VENKATI, S/o. POCHAIAH,** R/o. H.No. 2-13, Kummarikunta, Mdl: Julapalli, Peddapalli Dist.,
**Jdr No. 5 NUTHI MALLAIAH, S/o. RAMALINGAM,** R/o. H.No. 2-126, Vill: Kothur, Mdl: Dharmaram, Peddapalli Dist.,
**Jdr No. 6 GADDAM DASHARATHA REDDY, S/o. HANUMAIAH,** R/o. H.No. 7-80/B, Vill & Mdl: Julapalli, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **20.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 228 of 2025 in E.P. No. 47 of 2024 in ARB No. 483 of 2014
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. K. Banesh & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 1 KANUKUNTLA BANESH, S/o. RAMULU,** R/o. Qr.No. ST2-856, Centenary Colony, Mdl: Kamanpur, Peddapalli Dist.,
**Jdr No. 2 KALLEPALLI RAVINDER, S/o. JAKKULU,** R/o. Qr.No. ST2-572, Centenary Colony, Mdl: Kamanpur, Peddapalli Dist.,
**Jdr No. 3 TUNGAPINDI ANAND, S/o. BHOOMAIAH,** R/o. Qr.No. SC2-69, Sharada Nagar, Godavarikhani, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **20.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 227 of 2025 in E.P. No. 160 of 2024 in ARB No. 54 of 2017
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. S. Seetha Ramaraju & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 1 SARIKONDA SEETHA RAMARAJU, S/o. NAGARAJU,** R/o. Qr.No. MD-37/518, Pothana Colony, 8 Incline Colony, Godavarikhani, Peddapalli Dist.,
**Jdr No. 2 MATETI SRINIVAS, S/o. RAJAM,** R/o. Qr.No. BCH-16, Vittal Nagar, Godavarikhani, Peddapalli Dist.,
**Jdr No. 4 GELLU SADAIAH, S/o. BHOOMAIAH,** R/o. Qr.No. ST2-822, 8 Incline Colony, Godavarikhani, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **20.06.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI**
E.A. No. 222 of 2025 in E.P. No. 34 of 2024 in ARB No. 1114 of 2014
Between: **M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,** Ramagundam Branch. ...Award Holder
AND **Mr. Ram Shankar & Others** ...Jdrs
**NOTICE**
To
**Jdr No. 1 RAM SHANKAR, S/o. Venkaty,** R/o. Block No. 15, MD-200, Pothana Colony, 8 Incline Colony, Godavarikhani, Peddapalli Dist.,
**Jdr No. 3 THALLA SWAMY, S/o. Rajalingu,** R/o. H.No. 10-1-215, New Maredupaka, Mdl: Ramagundam, Peddapalli Dist.,
**Jdr No. 4 GAJULA ODELU, S/o. Rayamallu,** R/o. Qr.No. MD-58/801, Pothana Colony, 8 Incline Colony, Godavarikhani, Peddapalli Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on **23.07.2025** for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder Godavarikhani.